కథ

'యదాహినేన్ద్రియార్థేషు న కర్మ స్వనుషజ్జతే
సర్వసంకల్ప సన్న్యాసీ యోగారూఢ స్తదోచ్యతే'

ఎపుడు శబ్దాది విషయములందును, కర్మలందును ఆసక్తినుంచడో, సమస్త సంకల్పములను విడిచిపెట్టునో, అపుడు మనుజుడు యోగారూఢుడు అని చెప్పబడును.

– భగవద్గీత

# గ్రాడ్యుయేట్

★ ★ ★

''ఏరా శ్రీనూ, ఆ తేజాగాడేంట్రా బాబూ..అసలేం మాట్లాడడు. అమ్మాయిల వైపు చూడడు. ఎవర్నీ కామెంట్ చేయడు. ఏమిటీ...ఏమైనా పర్సనల్ ప్రోబ్లమా?'' అడిగాడు వరుణ్. అతనితోపాటు వున్న మరో నలుగురు కూడా శ్రీను వైపు ఆతృతగా చూస్తున్నారు సమాధానం ఏం చెబుతాడోనని.

వాళ్లందరూ యూనివర్శిటీలో ఓ చెట్టుక్రింద మోటార్ బైక్ మీద కూర్చుని అటూ ఇటూ పోయే అమ్మాయిలను అప్పటివరకూ కామెంట్స్ చేసారు. వీళ్ల సంభాషణలో చోటుచేసుకున్న తేజ, కొంచెం దూరంగా మరో చెట్టు దగ్గర శ్రీను బైక్ మీద కూర్చున్నాడు.

''అలాంటిదేమీ లేదనుకుంటారా...మన అటెండర్ కృష్ణమూర్తి తెలుసు కదా, అతని మేనల్లుడే తేజ. వాళ్లింట్లో వుంటూ చదువుకుంటున్నాడు. ఎప్పుడోగానీ పెదవి విప్పడు. అంతెందుకు మాది పక్క ఇల్లు అయినా నాతోటే ఎక్కువగా మాట్లాడడు'' శ్రీను చెబుతూ వుండగానే, అటుగా వెళుతున్న అమ్మాయి వేసుకున్న డ్రెస్ నుద్దేశించి ''బ్లాక్ అండ్ ఎల్లో..బ్యూటీ ఫెలో'' అని ఒకడు కామెంట్ చేయడంతో శ్రీను చెప్పేది వినడం మానేసి అందరూ అటు తిరిగిపోయారు.

క్లాసులేమీ లేకపోయినా తేజా తనగురించి వెయిట్ చేస్తుండటంతో అక్కడ్నుంచి బైక్ దగ్గరకెళ్లి ''పోదాం పద'' అని బైక్ స్టార్ట్ చేసాడు శ్రీను. వెళ్లేముందు తన వాళ్లవైపు తిరిగి చేయి ఊపుతూ 'బై' అని, తేజ వెనుక కూర్చోవడంతో గేర్ వేసి ముందుకు పోనిచ్చాడు.

ఎప్పటికంటే తొందరగా వెళ్లిపోతున్న శ్రీనుని చూసి, ''వాడి సావాసంతో వీడు పాడయ్యేటట్టు వున్నాడు'' వరుణ్ అనడంతో మిత్రగణం నవ్వుకున్నారు.

★ ★ ★

''ఆ అమ్మాయి వేస్కున్న బ్రా కంపెనీ ఏంటో...'' అని శ్రీను అంటుండగా–

''ఒరేయ్ శ్రీను, మీ చెల్లాయి సుధను ఆ కుమార్‌గాడి గ్యాంగ్ ఏదో కామెంట్ చేసారు. నేను స్వయంగా చూసాను'' పరిగెత్తుకుంటూ రావడం వల్ల వొగరుస్తూ చెప్పాడు వరుణ్.

ఆ మాటలు విన్న తేజాకు నవ్వు వచ్చింది. వాళ్ల దగ్గరకొచ్చేటప్పటికి హాకీ బ్యాట్‌లు, చైన్లు ప్రత్యక్షమయ్యాయి.

ముందుకెళ్లబోతున్న తేజా పిలుపు విని, ఆగి వెనక్కి తిరిగి చూసాడు శ్రీను.

'ఇప్పుడు ఆ కుమార్ గ్యాంగ్‌ని కొట్టడం వల్ల సమస్య పరిష్కారం అవుతుందా?'' తేజా ప్రశ్న అక్కడెవ్వరికీ అర్థం కాలేదు. ప్రస్తుతం వాళ్లందరూ ఆవేశంతో ఊగిపోతున్నారు.

''ఏమిటి నువ్వు అనేది...వాళ్లు నా చెల్లెల్ని కామెంట్ చేస్తే చేతకానివాడిలా కూర్చోలేను. నువ్వు ఎలాగూ మాతో రావు కాబట్టి మాట్లాడకుండా నీ పని చూసుకో'' నీలా కాదు నేను అన్నట్టు వున్నాయి అతడి మాటలు.

'నువ్వు చేసిన పనే వాళ్లు కూడా చేస్తే తప్పా!? నేను వాడి తరుపున వకల్తా పుచ్చుకుని మాట్లాడటం లేదు. కొంచెం నేను చెప్పేది విను.''

''ఏ కళనున్నాడోగానీ శ్రీను ''సరే చెప్పు'' అన్నాడు. మిగతా వాళ్లందరికీ తేజా మీద చాలా కోపంగా ఉంది, వచ్చిన అవకాశం పోతుందేమోనని.

'ఇందాక నువు రాధను చూస్తూ చాలా అసహ్యంగా మాట్లాడావు. ప్రతిరోజూ మీరు చేసే పనులు ఇంచుమించుగా ఆ రకమైనవే కదా! ఈరోజు నీ చెల్లెల్ని ఎవడో అన్నాడని ఆవేశపడిపోతూ వెళుతున్నావు. నువ్వు కామెంట్ చేసేవాళ్లలో నీ చెల్లాయి లాంటిది వుంటుందని ఎందుకాలోచించవు? నీ దృష్టిలో నువ్వు చేసే పని సరదాకన్నట్టుగా వుంటుంది. అదే మరొకరు నీవాళ్లను చేస్తే పెద్దతప్పుగా కనిపిస్తుందా? పైగా తప్పు నీదగ్గర పెట్టుకుని వాళ్లని కొట్టడానికి బయల్దేరుతావా?''

''సారీ...'' అని శ్రీను బయల్దేరడంతో వెనుక 'మంద' అనుసరించింది.

''వీడో పౌరుషం లేని మగాడు'' వెళ్తూ వెళ్తూ వరుణ్ అన్న మాటలు వినిపించాయి తేజాకి. అతడికి సర్వసాధారణంగా కోపం రాదు. కొన్ని సంవత్సరాలపాటుగా చేసిన సాధన వల్ల వచ్చిన అలవాటు అది!

తరువాత క్లాసు లేకపోవడంతో లైబ్రరీ వైపు నడక ప్రారంభించాడు. అప్పటివరకు చెట్టుప్రక్కన నిలబడి అంతా గమనించిన ఒక అమ్మాయి క్యాంపస్ బయటికొచ్చేసింది. కొద్దిసేపట్లో అక్కడకు పోలీసులు వస్తారని ఆమె ఊహించింది.

★ ★ ★

సాహిత్య, సుధల తండ్రులిద్దరూ స్నేహితులవ్వడం వల్ల, వేర్వేరు క్లాసులైనా వీళ్లూ స్నేహితులయ్యారు. సుధను కుమార్ గ్యాంగ్ కామెంట్ చేస్తుంటే, ఆ విషయం వాళ్లన్నయ్యకు చెబుదామని వచ్చినామెకు వరుణ్ అది చెప్పేయడంతో వెనక్కి వెళ్లిపోతుండగా తేజా శ్రీనుని ఆగమనడంతో ఆమె కూడా ఆగింది.

ఇంటికెళ్లి స్నానం చేస్తున్నంతసేపు తేజా మాటలు గురించే ఆలోచించసాగింది. ఆమె తేజా క్లాస్‌మేట్! కానీ అటువంటి నైజంగలవారంటే ఎందుకో ఆమెకు చిరాకు.

తను వచ్చేసిన తరువాత కాలేజీలో ఏం జరిగిందో తెలుసుకుందామని సుధకు ఫోన్ చేసింది.

''సుధా! నేను సాహిత్యను. మీ అన్నయ్యకు ఏమీకాలేదు కదా!'' ఆమె లైన్లోకి రాగానే అడిగింది.

''లేదు, ఆ కుమార్‌గాడి తల పగిలిందట'' ఆమె మాటల్లో కసి స్పష్టంగా వినిపించింది.

అవీ ఇవీ మాట్లాడి ''ఓ.కె, వుంటాను మరి. రేపు హాలిడేనే కదా, సరదాగా మా ఇంటికి రా'' అని చెప్పి రిసీవర్ క్రెడిల్ చేసిందామె.

కొద్దిసేపు బాల్కనీలో పచార్లు చేసి, ఓ నిర్ణయానికొచ్చినట్టుగా తన టేబుల్ దగ్గరకెళ్లి కూర్చుని కాపీ వచ్చేలా పేపర్లు సెట్‌చేసి ఉత్తరం వ్రాయడం ప్రారంభించిందామె.

''హలో తేజాగారూ!

నేనెవరో మీకు తెలియదుగానీ మీగురించి నాకు చాలా తెలుసు! సాయంత్రం మీరు శ్రీనుతో మాట్లాడిన మాటలు విన్నాను.

మనిషి, తాను చెబితే వినేట్టుగా జంతుజాలాన్నంతటినీ, (ఆఖరికి మృగరాజుని సైతం) తయారుచేసుకున్నాడు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే..అదే మనిషి, మరో మనిషిని తన మంచి

మాట వినేటట్టుగా చేసుకోలేః ోవడమే! ఇక్కడ మనిషి జంతువుకంటే గొప్పస్థితి ో వున్నట్టో? లేక హీనస్థితిలో వున్నట్టో? నా ప్రశ్నకు జవాబు దొరకలేదండీ!

అయినా..మీలాంటి వాః ఎన్ని భోదలు చేసినాసరే వాళ్లేమీ మారరు.

ఓసారి ఆపి, అప్పటివ రకు వ్రాసింది చదివింది. 'బాగానే వుంది' అను కుంది కానీ, తేజాను విమర్శిస్తూ వ్రాద్దామ నుకుని మొదలుపెట్టి నామె అసలు అలా వ్రాయక పోవడము ఆశ్చ ర్యంగా అనిపించి, 'ఇప్పట్నుంచి ఘాటుగా వ్రాయాలి' అనుకుని తిరిగి మొదలుపెట్టింది.


''అలాంటివాళ్లతో వుంటు మీరు చాలా నెమ్మదస్థుడిలా వుంః టం, మా అమ్మాయిలందరికీ ఆశ్ర్చకరమైన విషయం! మిమ్మల్ని మావాళ్లు అందరూ 'ఎస్ సార్' అన్నమాట మాత్రమే ్చిన మూగ వాడు' అంటూ వుంటారు కూః !

మీగురించి నాకు తెల్సింది ఇ ్కడ ప్రస్తావించద ల్చుకున్నాను. ఎవరితోనూ ఎక ్వగా మాట్లాడ కుండా, అమ్మాయిల వైప చూడకుండా వుంటూ...ఇలా మీరు చే ు పనులన్నీ కే..వ..లం.. నటన అంటాన్నేను

'అమ్మాయిలను కామెంట్ చేయకపోవడం, దొంగచూపులు చూడకపోవడం ఇవి మీరు మంచి వాళ్లు అని మిగతావాళ్లకు తెలియ లని చేస్తున్నారు. ఈవిధంగా వుంటున్న మిమ్మల్ చూసి అమ్మా యిలు మీ ఆకర్షణలో పడత రని మీ అసలు ఉద్దేశ్యం. కరెక్ట్ కదూ!?

'ఇతడెంత బుద్ధిమంతుడు, ఆ కోతిమూక కంటే ఇతడే బెస్ట్, లైన్ వేస్తే ఇలాంటివాడికే వేయాలి' అని అమ్మాయిలందః ా అనుకోవాలని మీ ప్లాన్! అది ఓ రకంగా సక్సః అయినట్టే. మీకీ విషయం తెలుసో లేదోకానీ, మ క్లాసులో సగం పైగా అమ్మాయిలు మీ ఆకర్షణ ే పడి కొట్టుకు పోతున్నారు. అఫ్‌కోర్స్...మీ రు అందంగా వుండటం మీకు మరో క్వాలిఫికే న్ కూడా!

సాయంత్రం మీ ఉపన్యాసాని ఎవరైనా అమా యకమైన అమ్మాయి వింటే ప్లాన ా మీ వల్లో పడి పోను. నేను మాత్రం మిగతావ ్కి భిన్నురాలిని కాబట్టి, మీరు వేసుకున్న ః మంచితనపు



ముసుగు గురించి తెలిసిన తెలివైనదానిని కాబట్టి... మీరు వేసిన వలలో పడలేదు! ఎవరో ఒకరు వింటూంటారనే ఉద్దేశ్యంతోనే మీరు అలా మాట్లాడారు. ఎప్పుడూ ఎవరో ఒకరు చూస్తూం

డటం,

వింటు ండటం చేస్తారని నువ్వు నటిస్తూనే వుంట వు. కాకపోతే అది నటన అని ఎవరికీ తెలి యద నాలాంటి తెలివైనదానికి తప్ప! పైగా నీలో అటెం ర్‌కి మేనల్లుడుననే కాంప్లెక్స్ కూడా వుంది ప్రస్తుతం ఈ ఉత్తరం వ్రాయడానికి కారణ ం...'ఇకనుండి నీ ముసుగు తీసేసి మామ లుగా వుంటావని!' నువ్వు చేస్తున్న ఈ పని నులాంటివాళ్లు చేసేదానికంటే (వాళ్లు ధైర్యం ా చేయగలుగుతున్నారు కాబట్టి) హేయ మొసది

**ప్రత్యూష**

ఇప్పట్నుంచి నీ రెండో (అయ్‌మీన్ అసలు) రూపం గురించి అందరికీ చెప్పడం మొదలుపెడ తాను కాబట్టి, నీ వలలో ఏ అమ్మాయి పడదు. రివర్స్ ఏమైనా జరగొచ్చు. జాగ్రత్తగా వుండు!

నువ్వు మారతావని ఆశిస్తున్నాను.

ఎలా వుంది నా అనలైజేషన్. ఆశ్చర్యంగానూ, భయంగానూ అనిపిస్తుందేమో కదా! వీలైతే నేనె వరో తెలుసుకుని దీనికి రిప్లయ్ వ్రాయి.

–బై''

ఓసారి చదివి, మడతపెట్టి ఎన్వలప్ అంటి స్తుంటే, ''సాహిత్యా.. టిఫిన్ తినడానికి రా'' క్రిందనుండి తల్లి పిలుపు విన పడడంతో, 'రేపు పోస్ట్‌చేయాలి' అనుకుని పైనున్న బుక్‌లో పెట్టి క్రిందకు వెళ్లిందామె.

★ ★ ★

సాహిత్య ఆ ఉత్తరం పోస్ట్‌చేసి మూడ్రో జులయ్యింది. ఒకవేళ అది అంది, అతడు చదివితే రియాక్షన్ ఎలా వుంటుందా అని ఆమె రోజూ అతడినే గమనిస్తుంది. అతడెప్పటిలాగే వుంటున్నాడు.

వారం గడిచినా తేజాలో మార్పు ఏమీ కనపడ

కపోవడంతో అది అందిందో లేదోనన్న అనుమానం వచ్చిందామెకు! కార్బన్ కాపీ పేజీ క్రింద 'ఇది రెండో ఉత్తరం' అని వ్రాసి పోస్ట్ చేసింది.

ఒకవేళ అది అందిన తర్వాత అతడి రియాక్షన్ ఎలా వుంటుందో ఏమోగానీ, ప్రస్తుతం సాహిత్యకు మనస్సు మనస్సులో వుండటంలేదు. ఎంతసేపూ 'అతడేం చేస్తాడు' అన్న ఆలోచనతోనే గడుపుతుంది.

ఆరోజు క్లాసులో ప్రొఫెసర్ 'మీకు నచ్చిన విషయం మీద ఓ వ్యాసాన్ని తెలుగులో వ్రాయండి'' అనడం చాలామందికి ఆశ్చర్యం కలిగించింది.

''సిలబస్ పూర్తయిపోయింది కదా...సరదాగా ఎవరి మనఃస్థితి ఎలా వుందో తెలుసుకుందామని'' ఆయన స్టూడెంట్స్ సందేహాన్ని తీర్చడానికి అన్నట్టుగా చెప్పడంతో, అందరూ వ్రాయడం మొదలుపెట్టారు.

సాహిత్య 'ప్రకృతి వనరులు' గురించి వ్రాసింది. అర్ధవంతంగా మాత్రం వ్రాయలేకపోయింది. ఆమె మానసిక స్థితి ప్రస్తుతం అలా వుంది మరి!

మరో నాలుగు రోజుల తర్వాత, ఆమె యూనివర్శిటీ నుండి రాగానే 'నీకేదో ఉత్తరం వచ్చింది' అన్న తల్లి మాటలు వినగానే ఆమెకు శరీరమంతా పులకరించినట్లైంది. అది తప్పకుండా అతడి దగ్గర్నుంచేనన్న నమ్మకం ఆమెకి. 'తనే అని ఎలా కనుక్కున్నాడో? మొత్తం క్లాసులో వున్న అమ్మాయిలందరికీ పేరు, అడ్రస్ చేయకుండా పోస్ట్‌చేసి వుంటాడా!? చదివితేగానీ ఆ విషయమూ తెలీదు' కవర్ విప్పేలోపల ఇన్ని ప్రశ్నలు వేసుకుని, పరుగులాంటి నడకతో తన రూంలోకి చేరుకుని ఉత్తరం విప్పింది.

లైట్ ఎల్లోకలర్ పేపర్ మీద టర్కిష్ బ్లూ ఇంక్‌తో వ్రాసిన అక్షరాలను చదవగానే ఆమె మనసు విచిత్రమైన అనుభూతికి లోనయ్యింది. చివరున చూస్తే 'తేజా' అన్న సంతకం, దానితో పాటు తను పోస్ట్‌చేసిన రెండు కాపీలు వున్నాయి. 'ఏం వ్రాసాడో' అన్న ఉత్సుకతతో చదవడం ఆరంభించింది.

''హల్లో సాహిత్యా! (మొదట్లో గౌరవంతో సంభోదించి మధ్యలో నుండి ఏకవచనంలోకి దిగడం నాకిష్టంలేదు. బహుశా ఆ మార్పు నాకు తెలియకుండానే వచ్చేసుంటుంది. ఓసారి చూసుకుంటే ఆ 'సత్యం' నీకే తెలుస్తుంది).

అతడు వ్రాసింది రూఢీ చేసుకోవడానికి తను వ్రాసింది చదువుకుంటే తెలిసింది 'ఛ! తనిలా ఎందుకు చేసినట్టు!?' అనుకుని అతడి ఉత్తరం తిరిగి చదవడం ప్రారంభించింది

అసలు నీ మొదటి ఉత్తరం అందినప్పుడు నేనేమీ పట్టించుకోలేదు. రెండోసారి అదే ఉత్తరాన్ని పోస్ట్ చేయడంతో ఈ సమాధానం ఇవ్వాలన్పించి వ్రాసాను

ఏవరో మారిపోవాలని నేను ఉపన్యాసం ఇవ్వలేదు. అక్కడ 'నిజం' ఏమిటో చెప్పడానికి ప్రయత్నించాను. అంతే! నాగురించి అమ్మాయిలందరూ ఏ రకంగా కామెంట్ చేసుకున్నా నాకు జరిగే నష్టం లేదు. ఆ విషయం మీకు ఆనందాన్నిస్తుంటే నాకూ సంతోషమే!

నువ్వు, నన్ను కేవలం 'గమనించి', దానికి కొంత 'ఊహ'ను చేర్చి నాగురించి ఏదో ఎనలైజేషన్ చేసావు. దానిగురించి తర్వాత ప్రస్తావిస్తాను. ముందుగా నీగురించి నువ్వు తెలుసుకో. నీ చేతివ్రాతనుబట్టి, నువ్వు పెరిగిన వాతావరణాన్నిబట్టీ ఈ క్రింది మాటలు వ్రాస్తున్నాను.

నీమీద నీకు నమ్మకం ఎక్కువ! ప్రతీ విషయాన్ని నిర్మొహమాటంగా మాట్లాడతావు (అందుకే నాకు వ్రాసిన ఉత్తరం అలా వుంది). నువ్వు చంచలంగా...ఎప్పుడేం చేస్తావో చెప్పలేనివిధంగా ప్రవర్తిస్తుంటావు. చిన్న చిన్న థ్రిల్స్ అంటే నీకు చాలా ఇష్టం (నీ పేరు వ్రాయకుండా నాకు ఉత్తరం వ్రాయడం అలాంటి థ్రిల్లే).

నువ్వు, మిగతావాళ్లకి వ్యతిరేకంగా ఆలోచించడం (అందుకే...ఎవరూ ఆలోచించని రీతిలో నాగురించి వ్రాసావు) నీ బలహీనత అయితే, నీలో వున్న మంచిగుణం గర్వం లేకపోవడం. ఇవన్నీ నీకు ఇంతకుముందే తెల్సినవే! కానీ, ఇప్పటివరకూ బహుశా నీకు తెలిసినట్టు అనిపించి వుండదు.

ఇకపోతే...నీకు తెలియని విషయం ఏమిటంటే, క్షణక్షణానికీ నీ అభిప్రాయాలు మారిపోతూ వుంటాయి (ఆవేశంతో నన్నేదో సంస్కరించాలన్నట్టు నాకు ఉత్తరం వ్రాసినా, తరువాత 'అలా ఎందుకు వ్రాసాను' అనుకుని వుంటావు). అదేవిధంగా ఇప్పటివరకూ నామీద వున్న (ఒకవేళ వుంటే) దురభిప్రాయం ఈ ఉత్తరం పూర్తవ్వకుండానే సదభిప్రాయంగా మారిపోతుంది.

చివరి వాక్యానికి సాహిత్య ఉలిక్కిపడింది. తనని పూర్తిగా చదివేసినట్టుగా వున్న ఆ ఉత్తరాన్ని వ్రాసిన అతడిని తలుచుకుంటే మనసులో ఆదోరకమైన అనుభూతి ఏర్పడిందామెకు!

నేనేదో ముసుగో, తొడుగో వేసుకున్నానని తెగ ఇబ్బంది పడిపోతూ వ్రాసావు. నాకు కొన్ని నియమాలున్నాయి. వాటిని పాటిస్తున్నానేగాని, నాది నటన అనుకుంటే అది నీ పొరపాటు!

'తాము చాలా తెలివైనవాళ్లము అనుకునేవాళ్లు పరమ మూర్ఖులు' అని నేనెక్కడో చదివాను. ఈ చివరి వాక్యం చదవగానే ఆమె ముక్కుపుటాలు ఎరుపెక్కాయి. తమాయించుకుని చదవడం మొదలుపెట్టింది.

నాకెలాంటి కాంప్లెక్సులూ లేవు. నువ్వు నా 'ముసుగు' గురించి చెప్పేస్తే (అసలలాంటిదేమీ లేదుకాబట్టి) నేను భయపడక్కర్లేదు. నేనే అమ్మాయిని అప్రోచ్ అవ్వను కాబట్టి వాళ్లు రివర్స్‌లో వస్తారని జాగ్రత్త పడక్కర్లేదు.

ఇప్పుడు నామీద సదభిప్రాయం కాస్తా పోయి నాపై ఆకర్షణ ఏర్పడవచ్చు. కానీ అక్కడితో ఆపేయ్, ఎందుకంటే నాకు ఆల్రెడీ పెళ్లైపోయింది. ఇంటర్ చివర్లో మా మావయ్య (కృష్ణమూర్తిగారు కాదు) ఆఖరి కోరికగా తన కూతుర్ని చేసుకోమనడంతో...ఆర్నెల్ల తరువాత సెరిబ్రల్ హెమరేజ్ కారణంగా తను మరణించింది (బహుశా, ఇప్పుడు అర్ధమయ్యుంటుంది నేనెందుకిలా వుంటున్నానో).

ఇంకెప్పుడూ ఇలా అనవసర ఎనలైజేషన్స్ చేస్తూ, పేరు లేకుండా ఉత్తరాలు వ్రాయకు. ప్రొఫెసర్ ఆనందరావుగారి హెల్ప్‌తో నీ రైటింగ్ తెలుసుకోగలిగాను. రెండునెలల్లో గ్రాడ్యుయేషన్ పూర్తయిపోతుంది. తరువాత మా ఊరు వెళ్లిపోతాను (ఈ ఉత్తరం వలన నీకేమైనా బాధ కలిగితే క్షమించు).

గుడ్‌బై

–తేజా''

ఆమెకు మనసంతా అదోలా అయిపోయింది. చదువురీత్యా అతడు ఇంకా గ్రాడ్యుయేట్ కాకపోయినా, మనిషిగా అతడెప్పుడో 'గ్రాడ్యుయేట్' అయ్యాడని ఆమెకి అర్ధమైంది.

★

